మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 13   మంగళవారం   10 - 06 - 2025   పేజీలు: 8   వెల: 4

## వంక వాగుల్లో అక్రమ ఇసుక రవాణా



8లో..



అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద

## కంటైనర్ నౌక

- విళింజం పోర్టుకు చేరుకున్న ఎంఎస్‌సీ ఇరీనా
- భారీ సామర్థ్యంతో రికార్డు సృష్టించిన నౌక

మన గళం డెస్క్ : భారత సముద్ర వాణిజ్య రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక 'ఎంఎస్‌సీ ఇరినా' ఈ రోజు అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న 2లో..

## హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో తమపై నమోదైన



2లో..

# ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య



- అనంతపురం నగరంలో దారుణం
- రోడ్డు పక్కన సగం కాలిన స్థితిలో మృతదేహం లభ్యం!
- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న అధికారులు
- పోలీసుల నిర్లక్ష్యం లేదని స్పష్టం చేసిన సిఐ రాజేంద్రనాథ్ యాదవ్





మన గళం, అనంతపురం : అనంతపురం నగరంలో దారుణం చోటుచేసుకుంది. అనుమానాస్పద స్థితిలో ఇంటర్ సెకండియర్ విద్యార్థిని హత్యకు గురయింది. కాలిన గాయాలతో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ పరిధిలోని మణిపాల్ స్కూల్ సమీపంలో ఘటన చోటుచేసుకుంది. వారం రోజుల క్రితం కూతురు కనపడలేదని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఇవాళ విగతజీవిగా పడి ఉన్న కూతురు మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

ఇంటర్ విద్యార్థిని తన్మయి (20) మర్డర్ కేసులో పోలీసుల నిర్లక్ష్యం లేదని స్పష్టం చేసిన వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్.. విద్యార్థిని తన్మయి తల్లిదండ్రులు కంప్లైంట్ ఇచ్చిన రోజే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. అనుమానితులను కూడా అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నామన్నారు. సీసీకెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నా మని, అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని అన్నారు. బీర్ బాటిల్ తో తలపై కొట్టిన ఆనవాళ్లు ఉన్నాయని అనంతపురం వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. ఇంటర్ విద్యార్థిని తన్మయి మృతదేహానికి తాజాగా పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం తన్మయి డెడ్ బాడీని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. తన్మయి హత్య కేసులో నరేష్ అనే యువకుడిని అదుపులోకి 2లో..

ఉత్తమ విద్యార్థులకు

## షైనింగ్ స్టార్ అవార్డ్

- విజయనగరం జిల్లాలో షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హోంమంత్రి అనిత



మన గళం, విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 4,168 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డుల పేరుతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో 2లో..



పిఠాపురంలో నిరుద్యోగులకు

## గుడ్ న్యూస్

మన గళం, అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ యువతకు శుభవార్త తెలిపారు. పిఠాపురంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురానికి చెందిన 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లతో నిన్న ఆయన సమావేశమయ్యారు. ఈ 2లో..

రెండు నెలల్లో

## సేవలన్నీ వాట్సప్‌లో



మన గళం, అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్ కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణాంధ్రను 2లో..

## పెరుగుతున్న కరోనా కేసులు

- దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి..



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. కొన్ని రోజుల్లోనే మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6 వేలు క్రాస్ అయింది.. భారతదేశంలో ఆదివారం నాటికి యాక్టివ్ కోవిడ్-19 కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది.. ప్రస్తుతం దేశంలో 6491 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత 24 గంటల్లో ఎలాంటి 2లో..

వైసీపీ నేతల వ్యాఖ్యలపై

## లోకేశ్ తీవ్ర ఆగ్రహం

- మహిళల జోలికి వస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని లోకేశ్ హెచ్చరిక
- జగన్ రెడ్డి తీరునే వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నారని విమర్శ



మన గళం, అమరావతి : కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ పై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను అవమానించిన వారి ఫోటోల వద్ద మహిళలు శాంతియుతంగా నిరసన తెలియజేస్తే, వారిని వైసీపీ నాయకులు 'సంకరజాతి' అని అభివర్ణించడం దారుణమని మండిపడ్డారు. "ఏమిటీ ఈ భాష ఏమిటీ విపరీత ప్రవర్తన" అంటూ ఆయన వైసీపీ నేతల 2లో..

## అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక

మొదటి పేజీ తరువాయి కేరళలోని విళింజం అంతర్జాతీయ ఓడరేవుకు చేరుకుంది. ఈ భారీ నౌక మంగళవారం వరకు ఇక్కడే ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పరిణామం అత్యంత భారీ కంటైనర్ నౌకలను (అల్ట్రా-లార్జ్ కంటైనర్ వెసెల్స్ - యూఎల్‌సీవీ) నిర్వహించడంలో విళింజం పోర్టుకున్న అపార సామర్థ్యాన్ని స్పష్టం చేస్తోంది. ప్రపంచంలోనే అత్యధిక టీఈయూ (ఇరవై అడుగుల సమానమైన యూనిట్) సామర్థ్యం కలిగిన ఎంఎస్‌సీ ఇరినా, ఏకంగా 24,346 టీఈయూల కంటైనర్లను మోసుకెళ్లగలదు. ఇది ప్రపంచ షిప్పింగ్ రంగంలో ఈ నౌకను ఒక శక్తివంతమైనదిగా నిలబెడుతోంది. ఈ నౌక పొడవు 399.9 మీటర్లు కాగా, వెడల్పు 61.3 మీటర్లు. అంటే, ఒక సాధారణ ఫిఫా ఫుట్‌బాల్ మైదానం కంటే దాదాపు నాలుగు రెట్లు పెద్దది. ఆసియా, యూరప్ మధ్య పెద్ద మొత్తంలో కంటైనర్ల రవాణాను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ఎంఎస్‌సీ ఇరినా, వాణిజ్య మార్గాలను, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడిన ఈ ఓడరేవుకు, ఎంఎస్‌సీ ఇరినా వంటి భారీ నౌక రాక ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ లిమిటెడ్ అభివృద్ధి చేసి, నిర్వహిస్తున్న ఈ పోర్టుకు ఇటీవలే ఎంఎస్‌సీ తుర్కియే, ఎంఎస్‌సీ మిచెల్ కాపెల్లిని వంటి ఇతర ఐకాన్-క్లాస్ నౌకలు కూడా వచ్చాయి. దీంతో సముద్ర వాణిజ్యంలో ఈ పోర్టు ఒక కీలక కేంద్రంగా తన ఖ్యాతిని మరింత పటిష్టం చేసుకుంటోంది.

## హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ

ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. తమను ఈ కేసులో తప్పుగా ఇరికించారని ఆర్సీబీ, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. తమపై దాఖలైన కేసును రద్దు చేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఆర్సీబీతో పాటు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కూడా తమపై నమోదైన కేసుకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయం సాధించిన అనంతరం చిన్నస్వామి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట పెను విషాదానికి దారితీసింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటకు సంబంధం ఉన్నట్లు భావిస్తున్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్

మొదటి పేజీ తరువాయి ఉత్తమ అత్యుత్తమ కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఈ అవార్డులతో సత్కరించారు. విజయనగరం జిల్లాలో షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని కొనియాడారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయడం చాలా సంతోషమన్నారు. విద్య.. విలువలు నేర్పుతుందన్నారు. విద్య విలువలు నేర్పుతుంది అనే పదానికి నిదర్శనం అశోక్ గజపతిరాజు అని అన్నారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని.. పిల్లలు విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందన్నారు. పిల్లలకు చదువే భవిష్యత్తు, చదువే పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. ప్రతీ విద్యార్థి లక్ష్యం దిశగా ముందుకు వెళ్ళాలని తెలిపారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పిల్లలకు నడవడిక చాలా ముఖ్యమని.. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి అని సూచించారు.

## పెరుగుతున్న కరోనా కేసులు

మొదటి పేజీ తరువాయి మరణాలు నమోదుకాలేదు.. ఆదివారం మాత్రం ఆరు మరణాలు నమోదయ్యాయి. కేరళలో 144 కొత్త కేసులు నమోదయ్యాయి.. గుజరాత్, పశ్చిమ బెంగాల్ వరుసగా 105, 71 కేసులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జనవరి 1, 2025 నుండి దేశంలో ఇప్పటివరకు కోవిడ్-19 కారణంగా మొత్తం 65 మరణాలు సంభవించాయి. గత 24 గంటల్లో 753 మంది కోవిడ్-19 నుంచి కోలుకున్నారు. కేరళ, ఢిల్లీ, గుజరాత్, బెంగాల్, కర్నాటకలో కొవిడ్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 6861 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఇచ్చిన గణాంకాల ప్రకారం.. కేరళ 1957, గుజరాత్‌లో మొత్తం 980, ఢిల్లీ 728, ఆంధ్రప్రదేశ్ 85, తెలంగాణ 9 లో కరోనా కేసులు ఉన్నాయి. ఇదిలాఉంటే.. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో 16 ఏళ్ల బాలిక కరోనాతో మరణించింది. రెమ్‌డెసివిర్, టోసిలిజుమాబ్ ఇచ్చిన తర్వాత కూడా ప్రాణాలు దక్కలేదు.. ఆ బాలిక జూన్ 4 నుండి సోలా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య



మొదటి పేజీ తరువాయి తీసుకున్నారు. తన్మయి పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయడంతో నరేష్ అనే యువకుడు బీరు బాటిల్ తో తలపై కొట్టి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే నరేష్ అనే యువకుడికి అంతకుముందే పెళ్లి అయ్యిందని పోలీసుల విచారణలో తేలింది. జూన్ 3 రాత్రి తన్మయిని.. నరేష్ బైక్ పై వెళ్ళినట్లు గుర్తించాం. ఇంటి ఎదురుగా కూలీ పని చేస్తున్న నరేష్ అనే యువకుడుతో పాటు మరికొద్ది మంది కలిసి బీరు బాటిల్ కొట్టి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతపురం ఉరవకొండ ప్రధాన రహదారిలో కూడేరు వద్ద తన్మయి డెడ్ బాడీని గుర్తించిన ప్రాంతంలో క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టాయి. మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న వెంచర్ లోకి 200 మీటర్ల దూరం తన్మయిని తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన్మయి డెడ్ బాడీ లభించిన చోట మద్యం బాటిళ్లు గుర్తించారు. మందు బాబులకు అడ్డగా మారిన ముళ్ళపొదల్లో తన్మయి డెడ్ బాడీ ఉండడంతో పలు అనుమానాలు లేవనెత్తుతున్నారు. బైక్ పై తీసుకొచ్చిన నరేష్ తో పాటు మరికొందరు కలిసి హతమార్చరా.. లేదంటే ఈ ప్రాంతంలో మద్యం సేవించే వారు అఘాయిత్యానికి పాల్పడ్డారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసుల అదుపులో నరేష్ తో పాటు మరికొందరు యువకులు ఉన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనిపై అనంతపురం ఎస్పీతో హోం మంత్రి అనిత ఫోన్ లో మాట్లాడారు.

## పిఠాపురంలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్



సందర్భంగా వారికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. విద్యుత్ పనులు చేసే సమయంలో ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా రక్షణ పరికరాలు వాడాలని సూచించారు. మల్లం గ్రామంలో దళిత సామాజికవర్గానికి చెందిన పల్లపు సురేశ్ అనే ఎలక్ట్రీషియన్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం తనను కలచివేసిందన్నారు. ఈ ఘటన గ్రామంలో స్పర్థలకు దారితీసిందని, రాజకీయ లబ్ధి కోసం ఆలోచించేవారు ఇలాంటి గొడవలను పెద్దవి చేస్తారన్నారు. తాము మాత్రం సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రెండు నెలల్లో సేవలన్నీ వాట్సప్‌లో

మొదటి పేజీ తరువాయి అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు.

రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.

## వైసీపీ నేతల వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం



మొదటి పేజీ తరువాయి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల వైసీపీ నాయకులు, సాక్షి మీడియాకు చెందిన కొందరు జర్నలిస్టులు అనుసరిస్తున్న వైఖరిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా తప్పుపట్టారు. "తలపండిన సాక్షి జర్నలిస్టులు మహిళలను వేశ్యలు అంటూ అవమానించారు. ఇప్పుడు వైసీపీ నేతలు మహిళల్ని కించపరుస్తూ సంకరజాతి అంటూ దిగజారి మాట్లాడుతున్నారు. మహిళలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు!" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రవర్తన, జగన్ రెడ్డి తన తల్లిని, చెల్లిని తరిమేసిన అమానవీయ తీరును ఆదర్శంగా తీసుకున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు. మహిళల జోలికి వస్తే, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని నారా లోకేశ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ఉందని, అలాంటి వారిని కించపరిచేలా మాట్లాడటం సహించరానిదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సజ్జల వ్యాఖ్యల వీడియోను లోకేశ్ పంచుకున్నారు. ఇటీవల సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అనే జర్నలిస్టు "అమరావతి వేశ్యల రాజధాని" అంటూ అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులు సాక్షి టీవీ ప్రజెంటర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేశారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

మన గళం, అమరావతి : రాజకీయ నాయకుల అండతో నడిచే కొన్ని మీడియా సంస్థలు సమాజానికి అత్యంత ప్రమాదకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు చెందిన జర్నలిస్టులు ఒక ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం వాడటంపై ఆమె తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జర్నలిస్టులు ఇలాంటి అసత్య కథనాలను ఎలా ప్రసారం చేస్తారని ప్రశ్నించారు. విషయాన్ని వివరిస్తూ, "గుంటూరులో 150 ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయని, అవి ఫీమేల్ సెక్స్ వర్కర్స్‌తో రిజిస్టర్ అయి పనిచేస్తున్నాయని ఓ జర్నలిస్టు అన్నారు. ఇది పూర్తిగా తప్పు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇచ్చిన డేటా ప్రకారం ప్రతి జిల్లాలో, ప్రతి ఊరిలో ఎంతమంది ఫీమేల్ సెక్స్ వర్కర్స్ ఉన్నారు, ఎంతమంది ఎన్జీఓలు వారితో పనిచేస్తున్నారనేది చాలా స్పష్టంగా ఉంటుంది. ఎవరో చేసిన స్టడీ ఆధారంగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిందని కోట్ చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో కూడా ఒక ప్రాంతం పేరు చెప్పలేదు, రాష్ట్రం గురించి మొత్తం చెప్పారు. కానీ వీళ్లు రాజకీయ కారణాలతో దాన్ని వాడుకుని ఒక ప్రాంత మహిళలను అవమానించడం చాలా తప్పు" అని శైలజ అన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించండి

- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 13 అర్జీలు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువులోపు వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. ఒక్కొక అర్జీదారుడి నుండి సమస్యను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోచింగ్ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్.ఎఫ్.ఐ.నేతల డిమాండ్



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లాలోని 81 ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇష్టారాజ్యంగా ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, శానిటరీ, స్ట్రక్చరల్ సాండ్నెస్ సర్టిఫికెట్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేకపోయిన, పరికరాలతో కూడిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ ల్యాబ్స్, లైబ్రేరీ, లేపోయిన, విద్యా అర్హత లేని లెక్చరర్స్ కి రిక్రూట్మెంట్ చేసుకొంటూ కళాశాల కోర్సులతోపాటు వాటికి అందంగా నియాన్ ఐసి, నియాన్ పార్క్, ఎన్పిఎల్, సూపర్ -60, సి -120, మెడికన్, ఎయిమ్స్-160, సూపర్ చైనా, కోస్ పార్క్ జెడ్ స్ట్రీట్, ఎన్ఎంపిఎల్ స్పార్క్, జెఇ, నీట్, షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ పేర్లతో సెక్షన్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే కళాశాలలు అన్నీ కూడా కమర్షియల్ కాంప్లెక్స్ లోనే నడపడం వల్ల విద్యార్థులు కళాశాలకు వచ్చే సందర్భంలోనూ తిరిగి వెళ్లే సందర్భంలోనూ ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని, కళాశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, షూ, బెల్ట్, ఇతర స్టేషనరీ విక్రయిస్తూన్నారాని, విద్యార్థులు మానసిక శరీరక ఉల్లాసం కోసం ఏ రకమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం లేదు అన్నారు. అలగే చాలా కళాశాలలు ప్రతి సంవత్సరం ఆఫీయేషన్ రెన్యువల్ చేసుకోకపోయినా సిఫ్టింగ్ పర్మిషన్ రాకపోయినా శ్రీ చైతన్య, నారాయణ, స్టెల్లా, సృజన, ఎస్ వి వోకేషనల్, విజన్, శ్రీనివాస, నిధి, గ్లోబల్, వెంకటేశ్వర, మొదలగునవి నడుపుతున్నారాని వీటన్నిటి పైన జిల్లావ్యాప్తంగా విచారణ కమిటీ వేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడవని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని లేనిపక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు అమర్, అంజి ,తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనం లో భాగం చేసుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ప్రజలు యోగాను తమ దైనందిన జీవనం లో భాగంగా చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలి ర్యాలీని ప్రారంభించారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో యోగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రంగోలి, వ్యాసరచన, వకృత్వ, యోగా పోటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు యోగ పట్ల మంచి అవగాహనతో ఉన్నారని, యోగాను ప్రాక్టీస్ చేస్తూ ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా కార్యక్రమాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అనంతరం జాయింట్ కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, యోగాతో రోగాలు దూరం, యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది, యోగా ద్వారా ఆరోగ్యం ఆనందం పొందండి అని ర్యాలీలో ప్రజలు నినాదాలు చేస్తూ మరియు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్నారు. ర్యాలీ లో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి టి సి శాంత కుమారి,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిఎంహెచ్ఓ శాంతి కల, హౌసింగ్ పీడీ చిరంజీవి, డి సి ఓ రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, వెంకటరమణయ్య డ్వామా పిడి, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ ,మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, మెప్మా, ఫారెస్ట్ అధికారులు డి ఆర్ డి ఎ , మెప్మా ఆర్పీలు, సివోలు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లాలో రైతులకు 90 శాతం సబ్సిడీ పైన అవసరమైన మేరకు నాణ్యమైన ప్రామాణికత కలిగిన విత్తనాలు సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం అన్నారు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు

అధ్యక్షత వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి కే జగన్నాథం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై చాలా రోజులైనా ఇంతవరకు ప్రభుత్వము రైతులకు సరిపడినన్ని విత్తనాలు ఇవ్వడం లేదు వేరుశనగ కందిలాంటి విత్తనాలు కేవలం 40% సబ్సిడీపై ఇస్తున్నారు అవి కూడా సరిపోయిననివ్వడం లేదు ఈ సంవత్సరం నాణ్యతలేని నాసిరకం విత్తనాలు విత్తనాలను వ్యాపారస్తులు ప్రభుత్వానికి సరఫరా చేశారు వాటిని గమనించకుండా ప్రభుత్వం కొనుగోలు చేసింది దీనివలన ప్రభుత్వానికి రైతులకు కూడా నష్టము కావున వ్యవసాయ అధికారుల యొక్క పని విధానం సరిగా లేదు అంతేకాక ఇతర జిల్లాల నుండి కర్నూలు జిల్లాకు లూజు విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు చాలా వస్తున్నాయి వీటిని అరికట్టడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఇస్తానని ఇవ్వలేదు సీజన్ ప్రారంభమైనది కావున తక్షణమే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలి బ్యాంకులు రైతులకు క్రాప్ లోన్స్ ఇచ్చే ప్రక్రియను ప్రారంభించలేదు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలి రైతులకు వ్యవసాయానికి పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలి కావున అశాస్త్రీయంగా ఉన్నటువంటి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ సమంజసమైనది కాదు శాస్త్రీయ పద్ధతుల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా క్రాప్ లోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులు ఇస్తూ వాటితోపాటు పంట రుణాలు సబ్సిడీ విత్తనాలు ఇతర రకాలైన సంక్షేమ కార్యక్రమాలు కౌలు రైతులు కు కూడా అమలు పరచాలి అంతేగాక కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు నామమాత్రంగా మద్దతు ధరలు పెంచారు ఇది ఏమాత్రం సరిపోదు పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా పెరిగిన ధరల కనుగుణంగా రైతుల యొక్క పెరిగిన జీవన వ్యయానికి కనుగుణంగా మద్దతు ధరలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అంతేకాక రైతులు బయట విత్తనాలు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు కావున రైతులు యొక్క ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి గమనించడం లేదు వారు ఎన్నికల్లో అధికారంలోనికి రాకముందు రైతు ప్రభుత్వమని రైతు రాజ్యం తెస్తామని రైతు పక్షాన ఉంటామని పదేపదే చెప్పి చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు రైతులను పూర్తిగా మరచిపోయాడు కావున తక్షణమే రైతుల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న సిపిఐ నాయకులు మహిళా సమాఖ్య నాయకులు శాఖ కార్యదర్శి రబియా విజయ భీముడు మునెమ్మ కోటమ్మ చాంద్ బుడ్డల బువ్వమ్మ జ్యోతి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి

**- హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, అనురాధ**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు , అనురాధ అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను కోరారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించా లని అధికారులను కోరారు. ఈ



కార్యక్రమం లో హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయ

మన గళం,కర్నూలు సిటి : మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార సంఘటన మరువక ముందే అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని హత్య చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అత్యాచార హత్య ఘటన బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమయిందని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై విద్యార్థులపై చిన్నారులపై అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆమె తెలిపారు. అత్యాచారాలు హత్యల పైన స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుల్ని చట్టప్రకారం శిక్షించేలా చర్యలను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

- యోగాంధ్ర నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి
- పిజిఆర్ఎస్ కు 205 ధరరఖాస్తులు
- జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యలను నాణ్యతతో, వేగవంతంగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజా వినతులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించడం ద్వారా అర్జీదారుడు సంతృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా పరిష్కరించిన అర్జీలను కూడా ఎప్పటికప్పుడు ఆడిట్ చేసేలా చూడాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న 1741 దరఖాస్తులను, రీ ఓపెన్ అయిన 59 దరఖాస్తులను వెంటనే నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో వంద శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఇప్పటి వరకే యోగాంధ్రలో శిక్షణ ఇస్తున్న వారి యొక్క వేదిక, రిజిస్ట్రేషన్స్ పూర్తి కావాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పౌరుల నమోదు శాతం వంద శాతానికి చేరువలో ఉన్నాయని వంద శాతం పురోగతి సాధించేలా మండల, జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు.


పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు : గోస్పాడు మండలం, జిల్లెల గ్రామానికి చెందిన సత్యవతి తనకు సర్వే నెం.779/1లో ఒక ఎకరా పొలం ఉందని రీసర్వే చేసిన సమయంలో కేవలం 0.69 సెంట్లుగా ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని మిగతా భూమిని కూడా రీసర్వే చేయించి ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామానికి చెందిన డి.చెన్నకేవకి సర్వే నెం.117/1లో 8.52 ఎకరాల భూమి ఉందని, సదరు భూమిని కొంత మంది అక్రమంగా ఆక్రమించుకున్నారని తమ పొలాన్ని ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. రుద్రవరం మండలం బీరవోలు గ్రామానికి చెందిన వై.విష్ణువర్ధన్ రెడ్డికి సర్వే నెం.216లో 5 ఎకరాల 40 సెంట్ల భూమి ఉందని, సదరు భూమి కోర్టులో ఉండగానే ఇతరులు ఆన్లైన్ లో ఎక్కించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పగిలిపోయిన స్టోరేజ్ ట్యాంక్ ను వెంటనే మరమ్మత్తు లు చేయించాలి



మన గళం,కర్నూలు రూరల్ : పగిలిపోయిన స్టోరేజ్ ట్యాంకు వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో పగిలిపోయిన వాటర్ స్టోరేజ్ ట్యాంకు మరమ్మతులు చేయించాలని కర్నూలు మండలం ఎంపీడీవో రఘునాథ్ గారికి డివైఎఫ్ఐ నాయకులు అబ్దుల్లా ప్రకాష్ హరి కిషన్ రెడ్డి అంజి చాణిక్య తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో దాదాపు 5 వీధులు తాగునీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని తెలియజేశారు.ఆ సమస్యకు ప్రధాన కారణం గ్రామంలో ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంకు పగిలి పోవడం అని తెలియజేశారు. ఆ సమస్యపై అనేకసార్లు గ్రామ సచివాలయం అధికారులకు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని అన్నారు వారి నిర్లక్ష్యానికి గ్రామ ప్రజలు నెలకు ఒకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందన్నారు తమరైన జోక్యం చేసుకుని స్టోరేజ్ ట్యాంక్ మరమ్మతులు చేయించి ప్రతిరోజు మంచినీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# గుంతలు పడి కల్వర్టులు కొట్టుకుపోయిన రైతుల పొలాల దారులను మరమ్మతులు చేయండి



- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతల డిమాండ్

మన గళం,కర్నూలు రూరల్ : గుంతలు పడి కల్వర్టులు కొట్టుకుపోయిన రైతుల పొలాల దారులను మరమ్మతులు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామ రైతులతో కలిసి ప్రజా పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే దారులు పెద్దపాడు రోడ్డు గోకులపాడు రోడ్డు సల్కాపురం రోడ్డు గూడూరు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలియజేశారు. అనేకసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ స్పందించలేదని తెలియజేశారు. గ్రామంలో 4000 మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని వారికి అనుబంధంగా వందల మంది వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని ప్రతిరోజు ఆ దారిలో వెళ్లలేక ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలియజేశారు. బాగా వర్షాలు కురిసినప్పుడు రోడ్లు కోతకు గురవుతున్నాయని కల్వర్టులు కొట్టుకుపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు.వెంటనే ఆ సమస్యపై స్పందించి రోడ్లు మరమ్మతులు చేయించాలని రైతులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర గ్రామ రైతులు కృష్ణ శ్రీనివాసరెడ్డి భీమేష్ హరికిషన్ అంజి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పెమ్మసానిని కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు సిటి : కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పై వినతి పత్రం సమర్పించారు.. అనంతరం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఎం.పి నాగరాజు మంత్రి పెమ్మసానిని కోరారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ ఫ్యామిలీ ప్లానింగ్ ఓపి టిఫా స్కాన్ .



మన గళం,కర్నూలు వైద్యం : నగరంలోని స్థానిక ప్రభుత్వ పర్వజన వైద్యశాలలో గైనిక్ ఫ్యామిలీ ప్లానింగ్ ఓపి టిఫా స్కాన్ ప్రారంభమైంది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో టిఫ్ఫా స్కాన్ టెస్ట్ న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లో ఉన్న టిఫా స్కాన్ ను ఫ్యామిలీ ప్లానింగ్ ఒపిలో నూతనంగా ఏర్పాటు చేసి గర్భిణిలకు గర్భంలోని శిశువు ఎదుగుదల వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే టిఫా స్కాన్ ప్రారంభించి ఆసుపత్రిలో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తల్లీ బిడ్డల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గర్భిణులకు ఓపి దగ్గరే టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులో తీసుకొచ్చామని అన్నారు. టిఫా స్కానింగ్ అందుబాటులోకి తీసుకొచ్చినందు కు ఆసుపత్రి సూపరిం డెండెంట్ గారికి రేడియాలజీ మరియు గైనిక్ హెచ్ ఓ డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమాని కి ఆసుపత్రి డిప్యూటీ సూపరిం టెండెంట్, డా. శ్రీరాములు, సీఎస్ఆర్ఎంఓ, డా. వెంకటేశ్వర రావు, అడ్మినిస్ట్రేటర్, రేడియాలజీ హెచ్ ఓ డి, డా.రాధా రాణి, గైనిక్ హెచ్ ఓ డి, డా. శ్రీలక్ష్మి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఎం ఎం క్రెడిపై ఫినాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టి జి భరత్



మన గళం,కోడుమూరు : మహర్షి వాల్మీకీ బోయ సంఘం మహిళా విభాగం నియోజకవర్గ అద్యక్షురాలిగా కోడుమూరు నియోజకవర్గానికి బోయ ఎస్. వెంకట లక్ష్మి నియ మితుల య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ జాతి శ్రేయస్సు కు కృషి చేస్తానన్నారు. తమ జాతికి ఎస్టీ రిజర్వేషన్ వచ్చేదాకా పోరాడతానన్నారు.

# రేపటి నుండి శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ డ్యామ్ అండర్ వాటర్ వీడియోగ్రఫీ







మనగలం : శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ అండర్ వాటర్ వీడియో గ్రఫీని 10 నుంచి 12 రోజుల పాటు చిత్రీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 14 మంది నిపుణులు ఈరోజు సాయంత్రం లేదా రేపటి నుంచి లేటెస్ట్ కెమెరాలతో నీటిలోకి దిగి ప్లంజ్ పూల్ను చిత్రీకరిస్తారు. ఈ మేరకు కేబుల్ వే ద్వారా సంబంధిత మెటీరియల్ను తరలిస్తున్నారు.

## 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం




మనగళం, నంద్యాల :జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు,175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. కలెక్టెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ జిల్లా ప్రణాళిక అధికారి వేణుగోపాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని, ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని, ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

## ప్రతిభగల విద్యార్థులకు జిల్లా ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి




మన గళం కర్నూలు: కర్నూలు జిల్లా విద్యాశాఖ జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సైనింగ్ స్టార్స్ 2025 కర్నూలు నగరంలోని పెద్దపాడు దగ్గర పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ స్థాయిలో రాణించిన ప్రతిభగల విద్యార్థులకు జిల్లా ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేసి వాటితోపాటు 20,000 రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు మరియు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య గారు డిఇఓ శామ్యూల్ పాల్ గారు, పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు యోగాంధ్ర భాగంగా ప్రతి ఒక్కరూ యోగ చేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మానసిక సమస్యలు అనారోగ్యం దూరం అవుతావని ఎంపీడీవో ఏసీ రాముడు సూచించారు. సోమవారం కోడుమూరు గ్రామపంచాయతీ నుంచి పంపయ్య సర్కిల్ వరకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడుమూరు గ్రామపంచాయతీ మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. బాధలు పోవాలంటే అన్న అక్క చెల్లి యోగ చేయాలి అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు గేమ్ చేంజర్స్

- విద్యార్థులు భిన్నమైన ఆలోచనలతో విజయాలు సాధించాలి
- టెక్నాలజీని వినియోగించుకుని లక్ష్యాలను చేరుకోవాలి
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్



మన గళం,కర్నూలు రూరల్ : విద్యార్థులు గేమ్ చేంజర్స్ అని, విద్యార్థులు భిన్నమైన ఆలోచనలతో విజయాలు సాధించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ తల్లితండ్రులకు సూచించారు. సోమవారం పెద్ద పాడు రోడ్ లోని పుష్ప రాజ్ ఫంక్షన్ హాల్ లో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల లో ఉత్తీర్ణత మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభా పురస్కారం అవార్డు తో పాటు రూ. 20 వేలు, సర్టిఫికేట్ అందచేయడం చాలా గొప్ప విషయం అన్నారు.. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలను అమలు చేసి విద్యాశాఖ మంత్రి చరిత్ర సృష్టించారన్నారు.. విద్యార్థులు కేవలం సాధకులు మాత్రమే కాదని, భవిష్యత్తులో ప్రపంచాన్ని మార్చే వారు కూడా అవుతారన్నారు... షైనింగ్ స్టార్స్ గా ఎంపికైన వారు మిగతా విద్యార్థులకు స్ఫూర్తి కలిగిస్తారన్నారు.. అత్యధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్స్ స్థాయికి చేరుకున్న విద్యార్థులను విద్యాభివృద్ధి దిశగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలుతెలిపారు.. తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను పిల్లల మీద రుద్దొద్దని మంత్రి తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు జీవితంలో ఏది కావాలనుకుంటారో ఆ దిశగా తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. డాక్టర్లు, ఇంజనీర్ లే కాదు, వివిధ రంగాలు ఎన్నో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు..ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ టెక్నాలజీని విద్యార్థులు బాగా సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించా లన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి, జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని మంత్రి విద్యార్థులను ప్రోత్సహించారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం చాలా నిరుపేద కుటుంబంలో జన్మించారని, వారు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి, భారతరత్న అవార్డు గ్రహీతలయ్యారన్నారు.. విద్యకు పేదరికం అడ్డం కాదన్నారు..రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని, అన్ని వసతులతో పాటు మంచి ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. ఈ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.. విద్యాశాఖ మంత్రివర్యులు విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు విద్యా వ్యవస్థలో తీసుకొని వచ్చారన్నారు... ఓర్వకల్లు మండలం కాల్వ బుగ్గ రెసిడెన్షియల్ పాఠశాలకు 6 అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే పాణ్యం నియోజకవర్గం 4 మండలాలకు కేజీబీవీ పాఠశాలలకు 5 కోట్ల రూపాయలు, బీసీ, ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు కూడా 3 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు.. చిన్నటేకూరులో ఉన్న ఐఐటి అంబేద్కర్ నీట్ అకాడమీకి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని, మరమ్మతుల కొరకు సిఎస్ఆర్ నిధులు 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. కాబట్టి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో రాణించాలని ఎమ్మెల్యే తెలిపారు.. ఇంచార్జ్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ బోర్డు పరీక్షలలో బాగా రాణించిన విద్యార్థులను సత్కరించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. కుటుంబ జీవితంలో ఎదుర్కొంటున్న అన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, జీవితంలో అన్ని పోరాటాలు ఎదుర్కొని ఒక మైలురాయిని చేరుకోవడం నిజంగా సంతోషంగా ఉందని, ఇది మిగిలిన విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలామంది మంచి మార్కులు సాధించారని, ఇదే స్ఫూర్తిగా తీసుకొని చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు.. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జూనియర్ విద్యార్థులు కూడా మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని ఇదేవిధంగా మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు... పిల్లలు ఇంత బాగా మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు వెన్నెముకలాగా వెనుక ఉన్నారన్నారు... అదే విధంగా తల్లిదండ్రులు కూడా వారికి ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ వారి పిల్లలు బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని కృషి చేస్తున్నారన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు వచ్చేందుకుగాను ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా శిక్షణ ఇవ్వాలని జేసీ సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన 142 మంది విద్యార్థులకు, అ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో ప్రతిభ చాటిన 35 మంది విద్యార్థులు విద్యార్థులకు మంత్రివర్యులు, జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే లు మెడల్, సర్టిఫికెట్ అందజేసి 20 వేల రూపాయల చెక్కును అందజేశారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డీఈవో శామ్యూల్ పాల్ , డివిఈవో సుధీర్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# కరోనా సందర్భంగా రద్దు చేసిన రైళ్లను కొనసాగించాలి



- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు

మన గళం డోన్ కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను తిరిగి కొనసాగించాలని సొమ్ము ప్రజలది సోకు బడా కార్పొరేట్ దా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు కేంద్ర ప్రభుత్వం ,రైల్వే ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ అనంతరం సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించి 30 డిమాండ్లతో డిప్యూటీ స్టేషన్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కె రామాంజనేయులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి పూర్వ రాజధాని కర్నూల్ నుండి గుంటూరుకు అదేవిధంగా హుబ్లీ నుండి విజయవాడకు ప్యాసింజర్ రైళ్లు నడిచేవని అదేవిధంగా పేద ప్రజలు కార్మికులు కర్షకులు చిరు ఉద్యోగులు విద్యార్థులు వ్యవసాయ కూలీలు వారి బ్రతుకుతెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లాలంటే రైల్వే ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణించేవారని గత నాలుగు సంవత్సరాలుగా వాటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని ధనవంతులకి అనుకూలమైన వందేభారత్ లాంటి విలాసవంతమైన ట్రైన్లను ప్రవేశపెట్టారు తప్ప పేద ప్రజల ను పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు సామాన్య రైతులు వారి పొలాలను రైల్వే లైన్ల కోసం ఇస్తే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ బడా కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా వారికి రైల్వేలను దారా దత్తం చేయడం నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు సామాన్య ప్రజల డబ్బుతోనే రైల్వే అభివృద్ధి చేసుకుంటూ వారికి కనీసం సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యమని ప్రశ్నించారు కరోనాకు ముందు అనేక ప్యాసింజర్ రైళ్ల ద్వారా ప్రజలు సౌకర్యవంతంగా తక్కువ ఖర్చుతో సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు లాభాల బాటలో ఉన్న రైల్వే శాఖను నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత విలీనం చేసుకుని 200 రైళ్లను రైల్వే స్టేషన్ల నిర్వహణను బడా కార్పొరేట్లకు ధారా దత్త చేశారని ఆరోపించారు రద్దుచేసిన రైళ్లను అన్నిటిని మళ్లీ ఇప్పటికైనా పునరుద్ధరించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడుతుందని ఆయన హెచ్చరించారు రద్దయిన రైళ్లు కొనసాగించాలని రెండు రోజులపాటు సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని 1500 మంది స్వచ్ఛందంగా సంతకాలు చేశారని అన్నారు కర్నూలు డోన్ నంద్యాల ఆదోని గుంతకల్లు ప్రాంతాల రైళ్ల గురించి 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో %జూ×% జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య కే రాధాకృష్ణ డోన్ మండల కార్యదర్శి బి నారాయణ డోన్ పట్టణ, మండల సహాయ కార్యదర్శులు ఎన్ కె రామమోహన్ ఎం పుల్లయ్య ఎస్ హుస్సేన్ పీరా చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి అమృత రెడ్డి మాధవి ఏఐటీయూసీ అధ్యక్షుడు అన్వర్ %జూ×%పార్టీ శాఖ కార్యదర్శులు బాలమద్దయ్య చంద్రశేఖర్ కొండయ్య పాపారాయుడు రంగస్వామి ఏఐవైఎఫ్ నాయకుడు రాఘవేంద్ర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజు పై డీలర్ మల్లయ్య దాడికి యత్నం





మన గళం డోన్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఈరోజు సోమవారం డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజు మరియు వారి సిబ్బంది దీపక్ పై గోసాని పల్లె గ్రామానికి చెందినరేషన్ షాప్ నెంబరు 37 డీలర్ మల్లయ్య వాగ్వివాదం చేస్తూదాడికి యత్నం అడిషనల్ రైస్ కొరకు డీలర్ అప్లై చేసే ఉన్నాడు కావున డోన్ ఎమ్మార్వో ఆఫీస్ నుండి నంద్యాల డిఎస్ఓ ఆఫీస్ కి పంపడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజు తెలిపారు. డీలర్ మల్లయ్య నంద్యాల కు వెళ్లకుండా డోన్ తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్లి అడిషనల్ రైస్ కొరకు డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజ్ పై వారి సిబ్బందిపై దాడికి యత్నించాడు.

## కోడుమూరు మహిళా విభాగం వాల్మీకీ బోయ సంఘం అధ్యక్షురాలిగా బోయ ఎస్.వెంకట లక్ష్మి



మన గళం,కోడుమూరు : మహర్షి వాల్మీకీ బోయ సంఘం మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలిగా కోడుమూరు నియోజకవర్గానికి బోయ ఎస్. వెంకట లక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ జాతి శ్రేయస్సుకు కృషి చేస్తానన్నారు. తమ జాతికి ఎస్టీ రిజర్వేషన్ వచ్చేదాకా పోరాడతానన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ఉత్తమ పురస్కారాలు

- విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డు
- 182 మంది టెన్త్ విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం
- పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించండి
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్




మన గళం,నంద్యాల రూరల్ : టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రకటించిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం చాబోలు రోడ్డులోని ఎవ్ఆర్ కళ్యాణ మండలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం-2025 కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రేమాంత్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి అవార్డు గ్రహీతకు పతకం, రూ.20 వేల నగదు బహుమతి, అప్రిసియేషన్ సర్టిఫికెట్‌తో సత్కరించాన్నారు. విద్యలో నాణ్యత, నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 182 మంది టెన్త్ విద్యార్థులకు, ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన 35 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులనే భేదభావం లేకుండా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులను మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు అధిగమించాలన్నారు. 10వ తరగతిలో జిల్లాలో 82 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో సాంకేతికతను పెంచడానికి నాక్ విద్యా విధానాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్య శిక్షణ వైపు కూడా దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అలోచనల మేరకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు గాను ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేయడమే కాకుండా ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలనే తారతమ్యం లేకుండా కేవలం ప్రతిభనే కొలమానంగా తీసుకుంటూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్లేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకు తగ్గ కృషి చేయాలన్నారు. విద్యార్థులు కోర్ సబ్జెక్టు తో పాటు ఇతర నైపుణ్య మెలకువలను కూడా అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థులో నాయకత్వ లక్షణాలు అలవర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అన్ని విధాలుగా ఉత్సాహపరుస్తూ ఏ ఒక్క పరీక్షలో తప్పినా వారిని నిరుత్సాహపరచకుండా వెన్ను దట్టి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో విద్యార్థినిల ఉత్తీర్ణత 60 శాతం పైగా ఉందని మరింత పెంచేందుకు కూడా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో తప్పిన పిల్లలకు కూడా అవసరమైన సహాయ సహకారాలను అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు కూడా వారి ప్రతిభను దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థులు, తల్లిదండ్రులు వారి మనోభావాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మెడల్, 20వేల నగదు బహుమతిని అందజేశారు.

## సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దా కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర - 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలో సమ్మెలో పాల్గొన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న

మన గళం,ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న వివిధ రంగాల కార్మికులు సమ్మె చేస్తున్నటువంటి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక పట్టణంలోని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు 34 రోజులుగా సమ్మెను చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. ప్రధానంగా కార్మికులు సమ్మెలో పాల్గొనడం వలన విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తాగునీరు పైప్ లైన్ మరమ్మత్తులు మరియు వీధిలైట్ల్లో మరమ్మత్తులు ఎక్కడెక్కడ ఆగిపోయాయని అన్నారు. అందువలన ప్రజల దాహార్తికి మరియు వీధిలైట్లు సరిగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున తక్షణమే మున్సిపల్ అధికారులు సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను మరియు న్యాయమైన అన్ని డిమాండ్లను పరిష్కరించి విధులకు ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ బాలరాజు, బాబు,మునెప్ప, జయరాం, సంజన్న, నరసింహులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (08.06.2025) శ్రీ నోరి నారాయణమూర్తి, తెనాలి వారిచే ప్రవచనం దేవీమాహాత్మ్యం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజనిలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 95 ఫిర్యాదులు.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.

మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :

1) నా నలుగురు కుమారులు నాకు అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు మండలం, నిడ్జూరు గ్రామంకు చెందిన కె. సుంకులమ్మ ఫిర్యాదు చేశారు.

2) 4 ఎకరాల 50 సెంట్ల పొలాన్నినా మరిది లక్ష్మన్న ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, దిగువపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

3) వరంగల్ జిల్లా, మహబూబా బాద్ , లెనిన్ నగర్ కు చెందిన గండికోట శీను అనే వ్యక్తి ఆదోని ట్రాన్స్ పోర్టు ఆఫీసు నుండి లారీ బాడుగ కు తీసుకొని అందులో జెసిబి ని ఎక్కించుకుని మహరాష్ట్ర కు తీసుకెళ్ళాడు , మరి అక్కడి నుండి వరంగల్ జిల్లా కు తీసుకెళ్ళాడు, మొత్తం రూ. 63 వేలు బాడుగ మాట్లాడుకుని రూ. 20 వేలు మాత్రమే ఇచ్చి రూ. 43 వేలు ఇవ్వకుండా చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేస్తున్నాడని న్యాయం చేయాలని ఆదోనికి చెందిన నాగలక్ష్మీ ఫిర్యాదు చేశారు.

4) 34 సం. నా కుమారుడు వినయ్ కుమార్ ఒక సంవత్సరం నుండి కనిపించడం లేదని ఆచూకి తెలపాలని కర్నూలు, జోహారాపురం గ్రామానికి స్వామి దాసు ఫిర్యాదు చేశారు.

5) వెల్దుర్తికి చెందిన శ్రీశైలం వాసు నా పొలాన్ని ఆక్రమించికోవాలని ప్రయత్నిస్తున్నాడని కర్నూలుకు చెందిన రవి ఫిర్యాదు చేశారు.

6) పొలానికి వెళ్ళేందుకు లేకుండా కంచె వేసి, కేసు రాజీ కావాలని పెద్దమామ వెంకటేష్, రెండవ మామ గోవిందు లు బెదిరిస్తున్నారని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన పార్వతి ఫిర్యాదు చేశారు.

7) మా వీధిలో ఇళ్ళ ముందు ఆటోల్లో కూర్చుని కొంతమంది మద్యం సేవిస్తూ అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడం తో రోడ్డు పై వచ్చి , పోయే బైక్ లు కనపడక చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని కర్నూలు బుధవార పేటకు చెందిన చాముండేశ్వరి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు... కాటసాని.



మన గళం బనగానపల్లె : ఏ ప్రభుత్వమైనా శాశ్వతంగా ఉండదని బనగానపల్లె శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి సోమవారం అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన జరిగిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు డిబేట్లో మహిళలపై మాట్లాడిన కృష్ణంరాజు మాటలను సాక్షి మీడియా , వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు.నాయకులు ఖండించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వక్రీకరించి నాలుగు స్తంభమైన జర్నలిస్టుపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నట్లు ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అనగా తొక్కుతున్న, ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పడిన ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు ఉంటుందని వారి గొంతును వినిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి , బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అంగన్వాడీ విభాగ అధ్యక్షుడు సూరిబాబు, బనగానపల్లె మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు సన్నల జనార్దన్ రెడ్డి , కోవెలకుంట్ల మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు బివి నాగార్జున రెడ్డి , కోయిలకుంట్ల రైతు సంఘం అధ్యక్షులు కానాల రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాలుర ప్రీమెట్రిక్ వసతి గృహాన్ని పున:ప్రారంభించాలి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు మూసివేసిన బీసీ బాలుర ప్రీమేట్రిక్ వసతి గృహాన్ని పున:ప్రారంభించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో వెంకటేష్ నాయక్ గారికీ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ కోడుమూరు పట్టణంలో ఉన్న కోటవీధి సమీపంలో బ్రిటీష్ కాలంలో నిర్మించిన భవనం ప్రభుత్వ బీసీ బాలుర ప్రీమెట్రిక్ వసతి గృహంగా మారి ప్రస్తుతం ఆ భవనం వంద సంవత్సరాలు పూర్తికావడంతో శిథిలావస్థకు చేరుకొాగా, ఆ భవనం పైకప్పు పెంచులోడే పరిస్థితి ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో విద్యార్థులు హాస్టల్లో చేరేందుకు సాహసం చేయలేకపోతున్నారని వారు తెలిపారు. దీంతో బీసీ బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్ మూసి వేయడం కారణంగా విద్యార్థులు తమ చదువుల కోసం అమ్ముడగుంట్ల, లద్దగిరి గ్రామాల్లో ఉన్న హాస్టల్ కు వెళ్లి విద్యనభ్యసిస్తున్నట్లు చెప్పారు. కావున తక్షణమే బీ సి బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్ ను పున:పరిష్కరించాలని కోరారు కోడుమూరు ఎమ్మార్వో వెంకటేష్ నాయక్ స్పందిస్తూ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సిద్దు, హరి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందించాలి ఏపీ రైతు సంఘం డిమాండ్


మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈరోజు సిపిఐ ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోరుతూ రైతులకు మరియు భూమిలేని కవులు రైతులకు అన్నదాత సుఖీభవ కింద తక్షణమే రూ 20000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ మండల కార్యదర్శి బి.రాజుఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు రాజు రాముడు డిమాండ్ చేశారు. సోమవారం కోడుమూరులో తాసిల్దార్ వెంకటేష్ నాయక్ కు ఏపీ రైతు సంఘం తరపున సిపిఐ మండల కార్యదర్శి బి రాజు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన కూడా ఇప్పటివరకు రైతులకు అన్నదాత సుఖీభవ అందజేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా పే ఆఫ్ స్కేల్ ఫైనాన్స్ కింద పంట రుణాలను ఐదు లక్షలకు పెంచాలి. గ్రామసభలు నిర్వహించి భూ యజమానుల ప్రమేయం లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు అందజేయాలి. కౌలు రైతులకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా 2 లక్షల వ్యవసాయ పంట రుణాలను ఎలాంటి పూచికతూ లేకుండా ఇవ్వాలి. కౌలు రైతుల రక్షణ సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలి. దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు రిజర్వాయర్లు ప్రధాన కాలువలు చెరువులను మరమ్మత్తులు చేపట్టి వ్యవసాయ అనుగుణంగా తక్షణ పనులు చేపట్టాలి. వరి పంటకు పక్క రాష్ట్రాల వలె ఆంధ్రప్రదేశ్లో కూడా క్వింటాలకు అదనంగా 500 రూపాయలు చెల్లించాలి డిమాండ్ చేస్తున్నాం. పామాయిల్ దిగుమతి పై సు%శీ%ఖాన్ని విధించడాన్ని కేంద్ర ప్రభుత్వం పునః సంక్షించాలి. ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం జీఎస్టీని తక్షణమే ఉపసంహరించాలని కోరుతున్నాం. డాక్టర్ స్వామినాథన్ సిఫార్చేసిన వ్యవసాయ పనుల కనుగుణంగా అమలు చేయాలి. సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పరికరాలను విరివిగా అందించాలి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మద్దిలేటి,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగస్వామి, రైతులు కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



మన గళం, నంద్యాల కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ లో వర్చువల్ విధానం లో అన్ని జిల్లాలు, నియోజకవరా ్గలలో ప్రారంభించిన అనంతరం కలెక్టరేట్ లోని జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం- మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించడం జరుగుతుందని మంత్రికి వివరించారు. ఇందుకు గాను ప్రతి నియోజకవర్గం లో, ప్రతి జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యాలయంలో ఐదు మంది సచివాలయ సిబ్బంది చొప్పున ఏడు నియోజకవర్గాల్లో 35 మంది, జిల్లా కేంద్రంలో ఐదు మంది చొప్పున పనిచేయడానికి సుమారుగా 40 మంది సచివాలయ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా, నియోజకవర్గా లలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం 10లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా దాదాపు 293 రకాల సేవలు వినియోగం లోకి వస్తాయని మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేవస్థానముకు వాహనాలు అందజేత



మనగళం శ్రీశైలం : ఈ రోజు ఉదయం (08.06.2025 కెనర బ్యాంకు వారు దేవస్థానముకు బొలెరో మ్యాక్స్ పికప్ -1, బొలెరో కంపేర్-1, వాహనాలను దేవస్థానముకు విరాళంగా అందజేశారు. ఈ మేరకు కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావుకు అబ్యాంకు కర్నూల్ ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ సుశాంత్ కుమార్ వాహనాలను, వాటి సంభందించిన పత్రాలు అందజేయడం జరిగింది. ఈ రెండు వాహనాల విలువ సుమారు రూ.21.56 లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు, కెనర బ్యాంకు సీనియర్ మేనేజర్ వెంకటేష్ గౌడ్, కెనరా బ్యాంకు స్థానిక బ్రాంచ్ మేనేజర్ హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (08.06.2025) సాయంత్రానికి త్రయోదశి ఘడియలు ఉండడముతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 17 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టిన శనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

# వంక వాగుల్లో అక్రమ ఇసుక రవాణా

## – మామూళ్ల..మత్తే..కారణం..?

## చోద్యం చూస్తున్న అధికారులు



మన గళం,దేవనకొండ : దేవనకొండ మండలం వేలంకూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో వంక వాగుల్లో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోంది. దళారులు యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు ప్రతిరోజు 50 ట్రాక్టర్ల నుండి 100 ట్రాక్టర్ల వరకు ఇసుక రవాణా జరుగుతుంది. ఒక్కొక్క ట్రాక్టర్ ఇసుక 2000 రూపాయల నుంచి 2500 రూపాయలు అమ్ముతున్న దళారులు ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని దేవనకొండ గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు వాపోతున్నారు. దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వంకలో ప్రతినిత్యం అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది ఈ ఇసుక రవాణా గ్రామ స్థాయి నాయకుల అండదండలతో నడుస్తుందని ప్రజలు అంటున్నారు వెలంకూరు గ్రామ సర్పంచ్ కనుసన్నల్లో ఈ అక్రమ రవాణా జరుగుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంత పెద్ద స్థాయిలో భారీ ఇసుక రవాణా జరుగుతున్నా అటు రెవెన్యూ అధికారులు కానీ, మైనింగ్ అధికారులు కానీ కన్నెత్తి చూడడం లేదని ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం పై అధికారులకు చెప్పుదామని ఎవరైనా వెళ్లిన అటువైపు చూసిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అవసరమైతే వారిపై దాడి చేయడానికి కూడా వెనకాడడం లేదని ప్రజలు అంటున్నారు. ఈ ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు జరుగుతుండడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ అక్రమ ఇసుక రవాణా రాత్రి 12 గంటల తర్వాత కూడా జరుగుతుందని, ఈ ట్రాక్టర్ల ధ్వని కాలుష్యం వలన రాత్రి సమయంలో చిన్న పిల్లలకు వృద్ధులకు గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు ఈ ట్రాక్టర్ల రాకపోకల వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అన్న సమాచారం మేరకు వివరణ ఇవ్వవలసిందిగా దేవనకొండ ఎమ్మార్వో ను అడుగగా విస్తుపోయే విధంగా సమాధానం ఇచ్చారు. నేను ఇక్కడికి ఎమ్మార్వో గా బదిలీ అయి వచ్చి మూడు నెలలు మాత్రమే అయిందని ఇక్కడ ఎలాంటి అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాలు జరుగుతున్నాయో తనకు తెలియదని తన దృష్టికి ఇంతవరకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం కూడా రాలేదని అసలు ఇక్కడ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా......?అని తిరిగి ప్రశ్నించడం గమనార్హం. దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి మూడు నెలలు అవుతుందని, అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోలేదని తహశీల్దార్ సమాధానమివ్వడం విశేషం. ఈ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న విషయం విఆర్ఓ ను అడిగి తెలుసుకుంటానని విఆర్ఓ ను పిలిపించి వివరణ అడగగా వేలంకూరు గ్రామ పరిధి విఆర్ఓ ఇచ్చిన వివరణ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం తెలుసని, కానీ అది రాత్రిపూట మాత్రమే జరుగుతుందని ఆ రాత్రిపూట తలారులను పంపించి ఇసుక రవాణా జరగకుండా అడ్డుకుంటున్నామని కానీ ఉదయం పూట అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారన్న విషయం తనకు తెలియదని వీఆర్వో అన్నారు .ఈ అక్రమ ఇసుక రవాణా విషయం సదరు విఆర్ఓ కు తెలిసినా, కనీస సమాచారం ఎమ్మార్వో కు తెలియక పోవడం గమనార్హం ....? మరి ఆ విఆర్ఓ ఎందుకు అక్రమ ఇసుక రవాణా గురించిన సమాచారము ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్లలేదు అన్న విషయము ప్రశ్నార్ధకంగా మారింది..... వీఆర్వో ను మరి ఎమ్మార్వో కు మీరు ఈ విషయము తెలియపరిచారా లేదా అని అడగగా వెంటనే ఎమ్మార్వో కల్పించుకొని గతంలో ఒకసారి ఆర్ ఐ తలారులు ఇసుక రవాణాను అడ్డుకోవడానికి వెళ్ళినప్పుడు వారిపై దాడులు చేశారని చెప్పారు. తనకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అన్న విషయము తెలియదని చెప్పిన ఎమ్మార్వో తిరిగి ఆర్ఐ తలారులపై దాడికి ప్రయత్నించారు అని చెప్పడం గమనార్హం. ఒకే వ్యవహారంపై ఎమ్మార్వో రెండు రకాలుగా మాట్లాడడం ఎంతో హాస్యాస్పదం. ఇకపై ఇలాంటి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం తన దాకా వస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ చెబుతూ మాట దాటవేశారు. ఈ అక్రమ ఇసుక రవాణా వ్యవహారంలో అధికారులకు ఎంతెంత మొత్తాలు ముడుతున్నాయో... లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక.



# పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (08.06.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# ఆంధ్రప్రదేశ్ ను ఉన్నత స్థానంలో నిలపడమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈరోజు స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక నియోజకవర్గ కార్యాలయంను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోడుమూరులో సోమవారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ను ఉన్నత స్థానంలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని కొనియాడారు. ప్రతి నియోజకవర్గంలో 175 మంది ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా నియోజకవర్గస్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు అవుతుంది ఆనాటికి మన మన దేశం అగ్ర దేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. దీనికి స్వర్ణాంధ్ర 2047 విజన్ తో బీజం పడిందని వివరించారు. ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం యాక్షన్ తయారు చేశామని ముఖ్యంగా మూడు రంగాల అభివృద్ధి చెందాలని వివరించారు. అవి వ్యవసాయం 41 శాతం, పరిశ్రమలు 30 శాతం,సర్వీస్ సెక్టార్ 28 శాతం అభివృద్ధి చెందేటట్లు ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేష్ నాయక్, ఎంపీడీవో రాముడు ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310